
రాందేవ్‌గూడలో.. సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్


రిసాలబజార్‌లో.. బీజేపీ నాయకుడు శ్రీకాంత్‌చారి తదితరులు


గుడిమల్కాపూర్‌లో..


గుడిమల్కాపూర్ భోలక్‌మాత మందిర్‌లో...


కనకదుర్గ బైక్ సర్వీస్ వద్ద.. పరమేశ్వర్, రాంబాబు తదితరులు


దబీర్‌పురాలో సహజ వినాయక దేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జై గణేశా.. జైజై గణేశా..

గణపతి నవరాత్రి ఉత్సవాలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం భక్తులు గణనాథుడికి ఇష్టమైన ఉండ్రాళ్లు, పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. – చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


బాలాగంజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఫ్యూచర్ ఫౌండేషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో..


సుల్తాన్‌పురా బద్రీనాథ్ గణేష్ మండపంలో..



హనుమాన్ టెంపుల్‌లో..


పూజల్లో ఎమ్మెల్యే రాజాసింగ్


కోమటివాడిలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..


వెస్ట్ చంద్రానగర్ బంగారు మైసమ్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


పటేల్‌నగర్‌లోని మాతా మాణికేశ్వరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


అలియాబాద్‌లో.. అడిషనల్ డీసీపీ మాజిద్, ఏసీపీ చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరుపతి చందు


ఎంఎస్.9 సుమా ఎన్‌క్లేవ్‌లో..


ఇషాక్ కాలనీలో.. అడిషనల్ డీసీపీ అశోక్, ఏసీపీ రమేష్, గ్రేటర్ బీజేపీ నాయకుడు ఆనంద్ మరిపల్లి


చుడిబజార్‌లో..డాక్టర్ భగవంతరావు, కార్పొరేటర్ బోయిని దర్శన్, నట్రాజ్ నాందారి

గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం


అవార్డు గ్రహీతలతో బండారు దత్తాత్రేయ, సముద్రాల వేణుగోపాలాచారి, శేష సాయి, బాల్‌రెడ్డి

నాంపల్లి: ప్రపంచ భాషలన్నిటిలో తెలుగు భాషకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. నాంపల్లిలోని నందమూరి తారక రామారావు కళా మందిరంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు అద్దంకి రాజా యోనా, పుడమి సాహిత్య వేదిక వ్యవస్థాపకులు బాల్‌రెడ్డి, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షురాలు గిడుగు కాంతికృష్ణ తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. తెలుగు భాష ఖ్యాతిని ఇనుమడింప చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయుడని కొనియాడారు. విశిష్ట అతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ..తెలుగు భాషా సంస్కృతులను ఎవరూ మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యఅతిథుల చేతుల మీదుగా 21 మంది వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతుల్ని తెలుగు కీర్తి పురస్కారాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండో కెనెడియన్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు రొయ్యూరు శేష సాయి, గిడుగు రామ్మూర్తి పంతులు మనుమడు గిడుగు వేంకట రామకృష్ణారావు, భక్త రామదాసు పదవ తరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, గుర్రం జాషువా మూడవ తరం వారసుడు డాక్టర్ బి.ఆర్.సుషీల్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం


రాజాసింగ్‌తో నూతన కమిటీ సభ్యులు

లంగర్‌హౌస్: ఆర్యవైశ్య సమాజం మరింత సేవా దృక్పథంతో రాజకీయాల్లో ప్రత్యక్షంగా సేవలు అందించాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. లంగర్‌హౌస్ డివిజన్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాజాసింగ్ మాట్లాడుతూ..తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అనుమానమే అని హిందువులందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండాలన్నారు. లంగర్‌హౌస్ డివిజన్ అధ్యక్షుడిగా ఉప్పు వెంకట మాధుర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి క్రిష్ణమూర్తి, కోశాధికారిగా లక్ష్మణ్‌గుప్తా, అడ్మిన్ ఉపాధ్యక్షుడిగా రాములయ్య, సమాచార కర్తగా దశరథం, మహిళా అధ్యక్షురాలుగా స్వరూప, ప్రధాన కార్యదర్శిగా శ్రీలక్ష్మి, కోశాధికారిగా హైమావతి, ఉపాధ్యక్షురాలుగా చంద్రకళ ఎన్నికయ్యారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్ గుప్తా నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ కార్యక్రమంలో వాసవీ సేవా కేంద్ర అధ్యక్షుడు రమేష్ గుప్తా, ద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్టు అధ్యక్షుడు అశోక్‌కుమార్, బాబురావు గుప్తా, మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సుల్తాన్‌బజార్: పాత పెన్షన్ సాధనకు ప్రతి ఒక్క ఉద్యోగి పోరాట స్ఫూర్తిని పెంచుకోవాలని టీఎస్జీటీఎస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్స్ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్, కార్యదర్శి శ్రీనివాసరావు, ముజీబ్ హుస్సేనీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో జరుగనున్న పాత పెన్షన్ పోరాట సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు సంఘీభావం పలికారు. సత్యనారాయణరెడ్డి, కోశాధికారి ఎన్.సీ.రాజేందర్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి సునీల్‌రాజ్, అసోసియేట్ అధ్యక్షుడు రామాంజనేయులు, డీఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు దేవిదాస్, హరి, మామిడి ప్రభాకర్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నేతలు

శోభాయాత్రకు అవసరమైన చర్యలు: సీపీ


సమావేశంలో మాట్లాడుతున్న సీపీ ఆనంద్

చార్మినార్: వినాయక ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. నగరంలో ఇప్పటికే అవసరమైన మేరకు అదనపు బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామని..ఉత్సవాల నిర్వాహకులు విధినిర్వహణలోని పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. అలాగే పోలీసులు సైతం స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన మేరకు సలహాలు, సూచనలు చేయాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం పురానీహవేలీలోని పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో దక్షిణ మండలం పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తుపై చర్చించారు. మిలాద్–ఉన్–నబీ పండుగ కూడా ఉన్నందున శాంతి భద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు. గణేష్ విగ్రహాలను నిమజ్జనం కోసం త్వరగా తరలించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికపై చర్చించి, అందరు అధికారులకు తగిన సూచనలు చేశారు. వినాయక నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా పాతబస్తీ శివారు నుంచి నిర్వహించే శోభాయాత్రకు ఇప్పటినుంచే తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా, ఎస్బీ డీసీపీ కె.అపూర్వ రావు, ట్రాఫిక్ డీసీపీ ఆర్.వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ అధికారులు, సౌత్ జోన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

అఫ్జల్‌గంజ్: క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు యువ క్రీడాకారులు, విద్యార్థులు కృషి చేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం కోరారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైని ప్రసంగించారు. క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా క్రీడాకారులు కృషి చేయాలన్నారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ మండలి సలహాదారులు, లయన్ డాక్టర్ కోమటరెడ్డి గోపాల్‌రెడ్డి, సంస్థ కార్యదర్శి ఉదయశ్రీ, ప్రొఫెసర్ దీపాల, ప్రొఫెసర్ శ్రీదేవి, మేజర్ శివప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సయ్యద్ ఫరూక్ కమల డాక్టర్ కొండల్‌రెడ్డి, మేజర్ డాక్టర్ సయ్యద్ సద్దిఖ్ హసన్‌కు మేజర్ ధ్యాన్‌చంద్ ఎక్సలెన్సీ అవార్డులను ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజీనారాయణ ముదిరాజ్ వారికి అభినందనలు తెలిపారు.



విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు


ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు స్థలాన్ని గాజుల అంజయ్యతో కలిసి పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు

చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో ప్రాంగణం ముందు నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్పీడీసీఎల్ చార్మినార్ ఏడీఈ మహమ్మద్ మక్సూద్ తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, మొగల్‌పురా ఏఈ సత్యరాజులతో కలిసి ఆయన ఆలయం వద్దకు చేరుకొని కొత్తగా ఏర్పాటు చేయనున్న ట్రాన్స్‌ఫార్మర్ స్థలాన్ని పరిశీలించారు. అంతేకాకుండా విద్యుత్ వైర్లను అండర్ గ్రౌండ్ కేబుల్స్ కింద మార్చడానికి ఎలాంటి చర్యలు అవసరమో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాధ్యమైనంత వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు.

తేదీ మార్పుతో..టెన్షన్ ఫ్రీ

సమస్యలు తలెత్తకుండా మిలాద్–ఉన్–నబి వేడుకల తేదీ మార్పు

- 5న కాకుండా.. 14న మిలాద్ ఉన్ నబి వేడుకలకు నిర్ణయం
- మక్కా మసీదు, చార్మినార్ ప్రధాన రోడ్డులో ఇరు వర్గాల సామూహిక ఊరేగింపులు ఉండటంతో మార్పు
- ఊపిరి పీల్చుకున్న ఇరు వర్గాల ప్రజలు, పోలీసులు


మిలాద్–ఉన్–నబీ వేడుకల సందర్భంగా చార్మినార్ రోడ్డులో సామూహిక ఊరేగింపు (ఫైల్)

చార్మినార్: మిలాద్–ఉన్–నబీ వేడుకలు వచ్చే నెల 5న కాకుండా 14న నిర్వహించడానికి మిలాద్–ఉన్–నబీ సెంట్రల్ ఊరేగింపు ప్రతినిధులు ముందుకు రావడంతో ఇరు వర్గాల ప్రజలతో పాటు పోలీసులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చిన సలహా మేరకు ముస్లిం మత పెద్దలు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మజ్లిస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నగరంలో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో మిలాద్–ఉన్–నబీ వేడుకల తేదీని మార్చుతూ ప్రకటించారు. ఈనెల 14న అంటే 21 రబీ ఉల్ అవ్వల్ రోజున మిలాద్–ఉన్–నబీ ఊరేగింపును భారీ స్థాయిలో నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన బంజారాహిల్స్ లోని కమాన్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మిలాద్–ఉన్–నబీ వేడుకల సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

మక్కా మసీదు నుంచి సామూహిక ఊరేగింపు..

మిలాద్–ఉన్–నబీ వేడుకలను పురస్కరించుకొని ప్రధాన ఊరేగింపు మక్కా మసీదు నుంచి బయలుదేరుతుంది. ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలలో ముస్లింలు పెద్ద ఎత్తున సామూహిక ర్యాలీ నిర్వహిస్తారు. చార్మినార్, గుల్జార్ హౌస్, పత్తర్ గట్టి, మదీనా, సాలార్జంగ్ మ్యూజియం, దారుషిఫా, పురానీహవేలీ, మీరాలంమండి, కోట్లా అలీజా, బీబీ బజార్ క్రాస్ రోడ్ ద్వారా వోల్టా హోటల్ వద్ద ముగుస్తుంది. వేడుకలను పురస్కరించుకొని వారం రోజుల ముందు నుంచే అన్నదానంలతో పాటు ఆధ్యాత్మిక సభలు, సమావేశాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో వేడుకలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మిలాద్–ఉన్–నబీ వేడుకలను 14వ తేదీకి మార్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇదే ప్రధాన రోడ్డులో శోభాయాత్ర సైతం ఉండడంతో..

అనంత చతుర్దశి అయిన 6వ తేదీన పాతబస్తీ నుంచి వినాయక నిమజ్జనోత్సవాల శోభాయాత్ర కొనసాగనుంది. పాతబస్తీ శివారు ప్రాంతమైన బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్ర చాంద్రాయణగుట్ట, షంషేర్ గంజ్, మక్కా మసీద్, చార్మినార్, గుల్జార్ హౌస్, పత్తర్ గట్టి, మదీనా, నాయాపూల్ ద్వారా ముందుకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో జంట ఉత్సవాలు ఒకరోజు తేడాతో రావడంతో మిలాద్–ఉన్–నబీ సెంట్రల్ ఊరేగింపు కమిటీ వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. అందరి సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకోవడంపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితితో పాటు పోలీసు ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డీజీపీని కలిసిన బోయ నరేశ్




చాంద్రాయణగుట్ట: కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కంటెస్టెడ్ అభ్యర్థి బోయ నరేశ్ వినాయక చవితి ఉత్సవాలు, మిలాద్–ఉన్–నబీ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. సౌత్, ఈస్ట్ జోన్‌లో పని చేయని సీసీ కెమెరాలు, ప్రస్తుతం పని చేస్తున్న సీసీ కెమెరాలు, వినాయక నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ ఇతర విషయాలపై మాట్లాడారు.

మండపాల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి


జోనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పర్వతాల రాజేందర్

చాంద్రాయణగుట్ట: గణేష్, దేవి నవరాత్రోత్సవాల్లో మండపాల పరిసరాల్లో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ కోరారు. జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ చాంద్రాయణగుట్టలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయాలన్నారు. మోహన్ రెడ్డి, లక్ష్మణ్, దసపతి రాజు, కుమార స్వామి, మహేందర్ రెడ్డి, శిరసి గౌడ్ తదితరులున్నారు.

కళలు, సంస్కృతిని పరిరక్షించేందుకు కృషి చేయాలి



గన్‌ఫౌండ్రీ: కళలు, సంస్కృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో ప్రణవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి అకాడమీ 18వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నాట్య గురువు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ జి.పద్మజారెడ్డి శిష్య బృందం ప్రదర్శించిన 'రామ కథా సౌరభం'ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, ఆంధ్రప్రదేశ్ ఆప్కో ఎండీ డాక్టర్ రేఖరాణి, తెలుగు విశ్వవిద్యాలయం అకాడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వనజ ఉదయ్, ఆదాయ పన్ను శాఖ జాయింట్ కమిషనర్ దీపారెడ్డి పాల్గొన్నారు.

'తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో బహుజనులకు ఒరిగిందేమి లేదు'

నాంపల్లి: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఇబ్రాం శేఖర్ శుక్రవారం గన్‌పార్కు వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులర్పించారు. శంషాబాద్ నుంచి ర్యాలీగా నాంపల్లికి చేరుకున్న ఆయన గన్‌పార్కు నివాళులర్పించి ఏసీగార్డ్స్‌లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. అంతకు ముందు గన్‌పార్కు వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. పదేళ్ల తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో దోపిడీ చేసి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో బహుజనులకు ఒరిగిందేమి లేదని గుర్తు చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాం శేఖర్ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి ఎం.బాలయ్య, రాష్ట్ర సెంట్రల్ కో ఆర్డినేటర్ దయానంద్, నిషాని రామచందర్, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ ముదిరాజ్, ఈశ్వర్, మేతరి ప్రభు కుమార్, మంచాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన పాఠశాల ప్రహరీ

గోల్కొండ: రేతిగల్లిలోని ప్రభుత్వ సెకండ్ ల్యాన్సర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీ భారీ వర్షాల కారణంగా గురువారం రాత్రి రోడ్డువైపు కూలింది. ఈ ఘటనలో గోడకు ఆనుకొని పార్కు చేసి ఉన్న ఓ కారు పాక్షికంగా దెబ్బతింది. మరో ఐదు బైక్ ధ్వంసమయ్యాయి. కొంత కాలం నుంచి ప్రహరీ కూల్చి కొత్త ప్రహరీ నిర్మించాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆబేద్ అన్నారు.


కూలిన రేతిగల్లీ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ

గ్రంథావిష్కరణ


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రర్‌రావు తదితరులు

సుల్తాన్‌బజార్: కిన్నెర ఆర్ట్ థియేటర్స్, మాతృభాషా సమితి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా డాక్టర్ సగిలి సుధారాణి సంపాదకత్వం వహించిన ప్రాచీన తెలుగు మార్గాన్వేషణ–పరిష్కరణ గ్రంథావిష్కరణ కార్యక్రమం శుక్రవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేవీ రమణాచారి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ఎం.నాగేశ్వర్‌రావు, ప్రముఖ సాహితీవేత్త శ్రీరంగచార్య, మాతృభాష సమితి అధ్యక్షురాలు డాక్టర్ వసుంధరరెడ్డి, కిన్నెర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ప్రభాకర్‌రావు, మద్దాలి రఘురాం, ఎన్.ఎస్.రాజు పాల్గొన్నారు.